# విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

**కౌతవరం(గుడ్లవల్లేరు):** రాష్ట్ర స్థాయి బాక్సింగ్, కుస్తీ పోటీలకు కౌతవరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఆదివారం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో స్టేట్ లెవల్ బాక్సింగ్‌కు ఎంపికైన వి.రూప లావణ్యకుమార్(టెన్త్), అక్బర్ బాషా(టెన్త్), బి.మహాలక్ష్మి(టెన్త్), పి.అనూష(9వ తరగతి), జి.దుర్గాప్రసాద్(7వ తరగతి)ను ఆ హైస్కూల్ హెచ్‌ఎం పి.విజయకుమారి మంగళవారం అభినందించారు. అలాగే సోమవారం తేలప్రోలులో రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైన ఎం.వెంకటేశ్వరరావు(9వ తరగతి), బి.కొండలరావు(9వ తరగతి)ను కూడా ఆమె అభినందించారు. వారికి శిక్షణ ఇచ్చిన హైస్కూల్ పీడీ ఐవీ నారాయణ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు



**ఎంపికైన క్రీడాకారులతో హెచ్‌ఎం విజయకుమారి**

నంబూరి కిరణ్‌కుమార్, ఎంవీ రమణ, నళినీమోహన్, బి.సత్యనారాయణ, కరుణాకర్, సుబ్బారావు, ఎస్‌కే వలీ, సీఆర్పీ సరిపల్లి రాజేష్ ఉన్నారు.

సాక్షి
Wed, 31 August 2016
epaper.sakshi.com/c/12864612

## రాష్ట్రస్థాయి పోటీలకు కౌతవరం విద్యార్థులు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాక్సింగ్, రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ ఇమ్మడి వెంకటనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆది, సోమవారాల్లో విజయవాడ, తేలప్రోలలో నిర్వహించిన ఎంపిక పరీక్షల్లో పాఠశాలకు చెందిన బి. మహాలక్ష్మి, పి. అనూష, ఎండీ. అక్బర్‌బాషా, వి. రూపలావణ్యకుమారి, జి. దుర్గాప్రసాద్‌లు(బాక్సింగ్) బి. కొండలరావు, ఎం. వెంకటేశ్వరరావులు రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు ఆయన వెల్లడించారు. వీరిని హెచ్‌ఎం కుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.



ఎంపికైన విద్యార్థులతో పీడీ నారాయణ, తదితరులు

## రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు కౌతవరం విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో పీడీ నారాయణ తదితరులు

**కౌతవరం(గుడ్లవల్లేరు):** కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎండీ. అక్బర్, ఎం. దేవివెంకటేశ్వరరావు, కె. ఝాన్సీభవాని, ఎస్‌కే. షకీలా, బి. నాగజ్యోతి, ఎ. తేజశ్రీ రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారని పీడీ ఇమ్మడి వెంకటనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20, 21 తేదీల్లో అనంతపురంలో నిర్వహించనున్న పోటీల్లో వీరు పాల్గొంటారని వివరించారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయిని కుమారి తదితరులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి హాకీ, ఫుట్‌బాల్ పోటీలకు కౌతవరం విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో పీడీ నారాయణ

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బాలికల హాకీ, బాలుర ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని పీడీ ఇమ్మడి వెంకటనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం గన్నవరం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో కౌతవరం విద్యార్థులు యామిని, ఎండీ.హజారా, పండు, కావ్య, మానస, రేష్మ, అశోక్, చిన్నమనాయుడులు, ఫుట్‌బాల్‌కు వెంకటేశ్వరరావు ఎంపికయ్యారని ఆయన వివరించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు కౌతవరం విద్యార్థినులు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** ఈ నెల 29 నుంచి అక్టోబరు 2 వరకు అనంతపురంలో జరిగే 7వ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలకు మండలంలోని కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారని పీడీ ఇమ్మడి వెంకటనారాయణ, సీఆర్పీ సరిపల్లి రాజేశ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ.



విద్యార్థినులతో పీడీ నారాయణ తదితరులు

యామిని, ఎస్‌డీ చాందిని, ఎస్.అపర్ణ, ఎండీ.హజారా, డి.పండు, ఎం.మానస, యు.కావ్య, బీఎస్.లక్ష్మీలు ఎంపికయ్యారన్నారు. క్రీడాకారిణులను హెచ్‌ఎం విజయకుమార్, కిరణ్ కుమార్, రమణలు అభినందించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు కౌతవరం విద్యార్థినులు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** ఈ నెల 29 నుంచి అక్టోబరు 2 వరకు అనంతపురంలో జరిగే 7వ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలకు మండలంలోని కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారని పీడీ ఇమ్మడి వెంకటనారాయణ, సీఆర్పీ సరిపల్లి రాజేశ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ.



విద్యార్థినులతో పీడీ నారాయణ తదితరులు

యామిని, ఎస్‌డీ చాందిని, ఎస్.అపర్ణ, ఎండీ.హజారా, డి. పండు, ఎం.మానస, యు.కావ్య, టీఎస్.లక్ష్మీలు ఎంపికయ్యారన్నారు. క్రీడాకారిణులను హెచ్ఎం విజయకుమార్, కిరణ్ కుమార్, రమణలు అభినందించారు.

## రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో పీడీ నారాయణ, హెచ్ఎం కుమారి

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలలోని కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం విజయకుమారి, పీడీ ఇమ్మడి వెంకటనారాయణలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెయిట్‌లిఫ్టింగ్, బాక్సింగ్, హాకీ పోటీలకు 9 మంది ఎంపికైనట్లు వివరించారు. బాక్సింగ్ పోటీలకు వంశీకృష్ణ, వెంకటేశ్వరరావులు.., వెయిట్ లిఫ్టింగ్‌కు ఝాన్సీ భవాని, షకీల, తేజశ్రీలు.., హాకీకి భువనేశ్, చాణక్యలు ఎంపికైనట్లు చెప్పారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు కౌతవరం విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం, పీడీ నారాయణ

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరం ఉన్నత పాఠశాలకు చెందిన సీహెచ్. అయ్యప్ప, ఎన్. రవీంద్రలు నర్సాపట్నంలో జరిగే ఫుట్‌బాల్ పోటీలకు, పి. అనూష, ఎం. వెంకటేశ్వరరావులు నవంబరు మొదటి వారంలో జరిగే జూడో పోటీలకు ఎంపికైనట్లు పీడీ ఇమ్మడి వెంకటనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు కుమారిలు ఒక ప్రకటనలో తెలిపారు.


## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థినులతో హెచ్ఎం కుమారి, పీడీ నారాయణ తదితరులు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మండలంలోకి కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి ఖేల్ ఇండియా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, పీడీ ఇమ్మడి వెంకటనారాయణలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్- 17 విభాగంలో ఈడే యామిని, ఎండీ. హజారా, ఎస్కే చాందిని, డి. పండు, శొంఠి అపర్ణ, విన్నకోట అమ్ములు, డి. వనజ, ముత్యాల బ్లెస్సీలు, అండర్- 14 విభాగంలో బొల్లా నాగ లక్ష్మి, యు. కావ్య, ఎం. మానస, ఎండీ. హమీరా, ఎస్‌డీ. మొబీనాలు ఎంపికయ్యారన్నారు. ఈ నెలాఖరులో చిత్తూరులో జరిగే హాకీ పోటీల్లో వీరు పాల్గొంటారని వివరించారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు కౌతవరం విద్యార్థి



అక్బర్‌బాషాతో పీడీ నారాయణ

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మండలంలోని కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన మహ్మద్ అక్బర్‌బాషా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ ఇమ్మడి వెంకటనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7, 8, 9 తేదీల్లో విశాఖలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. బాషాను ప్రధానోపాధ్యాయిని విజయకుమారి అభినందించారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో కౌతవరం విద్యార్థులు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు చిత్తూరులోని డీఎస్‌ఏ ప్రాంగణంలో బుధ, గురువారాల్లో జరిగే రాష్ట్రస్థాయి ఖేల్ ఇండియా పోటీల్లో ఖోఖో, హాకీ, విలువిద్య పోటీల్లో పాల్గొంటున్నట్లు పీడీ ఇమ్మడి వెంకటనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. హాకీలో డి.వనజ, శొంఠి అపర్ణ, గుమ్మడి శ్రావణిలు అర్చరీలో ఎం.మహాలక్ష్మి, పి.అనూష, బి.కొండలరావు, ఒ.మున్నాబాబు, కేతినేని అజయ్‌లు ఖోఖోలో ఎస్‌డీ.చాందిని, వై.యామిని, ఎండీ.హజరా, ఇమ్మడి రోహిత్‌సాయి,



ఖోఖోకు ఎంపికైన విద్యార్థులతో పీడీ, డీఎస్‌డీవో సిరాజుద్దీన్

ఈడే యామినిలు పాల్గొంటారన్నారు. డీఎస్‌డీవో సిరాజుద్దీన్, మేనేజర్లుగా రాజశేఖర్, కరీంలు జిల్లాప్రతినిధులుగా హాజరువుతున్నట్లు చెప్పారు.

## ఉత్సాహంగా క్రీడా పోటీలు



పరుగు పందెంలో పాల్గొన్న విద్యార్థులు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరం జడ్పీ హైస్కూల్‌లో రెండు రోజులు పాటు నిర్వహిస్తున్న మండల స్థాయి పైకా క్రీడల పోటీలు ముగిశాయి. అత్యధిక క్రీడల పోటీల్లో గుడ్లవల్లేరు, వడ్లమన్నాడు, కౌతవరం, అంగలూరు పాఠశాలల విద్యార్థులు సత్తా చాటి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. పీడీ ఇమ్మడి నారాయణ తెలిపిన మేరకు.. బాలుర, బాలికల విభాగాల్లో సీనియర్స్, జూనియర్స్‌గా ప్రథమ, ద్వితీయ స్థానాలు ఇలా ఉన్నాయి... ఖోఖోలో బాలుర సీనియర్స్, జూనియర్స్ విజేతలుగా గుడ్లవల్లేరు-అంగలూరు, వడ్లమన్నాడు-వెణుతురుమిల్లి, బాలికల విభాగంలో అంగలూరు-విన్నకోట, గుడ్లవల్లేరు-అంగలూరు విద్యార్థులు, కబడ్డీలో బాలురలో గుడ్లవల్లేరు-కౌతవరం, గుడ్లవల్లేరు-పెంజెంద్ర, బాలికల్లో అంగలూరు-వడ్లమన్నాడు, వడ్లమన్నాడు-విన్నకోట విద్యార్థులు, వాలీబాల్‌లో బాలురలో డోకిపర్రు-అంగలూరు, బాలికల్లో అంగలూరు-వడ్లమన్నాడు, కౌతవరం-వడ్లమన్నాడు విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వ్యక్తిగత అంశాలైన పరుగుపందెం, డిస్కస్‌త్రో, హైజంప్, జావెలెన్‌త్రో విభాగాల్లోనూ విజేతలను ప్రకటించారు. హెచ్‌ఎం విజయకుమారి, పీడీ ఇమ్మడి వెంకటనారాయణ పాల్గొన్నారు.

## రూ.8లక్షలతో హైస్కూల్ అభివృద్ధి

కౌతవరం (గుడ్లవల్లేరు) : కౌతవరంలోని కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌ను రూ.8లక్షలతో అభివృద్ధి చేస్తున్నారు. ఈ నిధులను దామోదరయ్య కుటుంబీకులు సమకూర్చారని కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వల్లభనేని బాబూరావు, కానూరి బాలకృష్ణ మోహన్(బాలు) గురువారం తెలిపారు. ఈ నిధులతో హైస్కూల్‌ను రంగులతో తీర్చిదిద్దుతున్నారు.



హైస్కూల్ భవనానికి రంగులు వేస్తున్న కార్మికుడు

సాక్షి Fri, 05 August 2016
epaper.sakshi.com/c/12260285

## జెడ్పీ హైస్కూల్లో రోడ్డు అభివృద్ధి

కొత్తవరం(గుడ్లవల్లేరు): శ్రీకానూరి దామోదరయ్య జెడ్పీ హైస్కూల్లోని చౌక్ చుట్టూ సిమెంట్ రోడ్డు నిర్మించారు. దామోదరయ్య కుటుంబీకులు కేటాయించిన రూ.ఎనిమిది లక్షల్లో భాగంగా రోడ్డు నిర్మించినట్లు కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వల్లభనేని బాబూరావు, కానూరి బాలకృష్ణమోహన్(బాలు) తెలిపారు.



సీసీ రోడ్డు తడుపుతున్న సిబ్బంది

సాక్షి Mon, 08 August 2016
epaper.sakshi.com/c/12355573

## ₹ 8 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం

**కొత్తవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** సమాజ శ్రేయస్సుకు విద్య ఎంతో కీలకమని, విద్యాభివృద్ధికి సహకరించే దాతలకు నేడు సమాజంలో కొరత లేదని జిల్లా పాలసమితి డైరెక్టర్ వల్లభనేని బాబూరావు పేర్కొన్నారు మండలంలోని కొత్తవరం శ్రీకానూరి దామోదరయ్య జడ్పీ ఉన్నత పాఠశాలలో ₹ 8 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్‌రోడ్డు నిర్మాణానికి ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు హైస్కూల్ నిర్మాణదాత దివంగత దామోదరయ్య కుటుంబ సభ్యులు ఈ మొత్తం వ్యయాన్ని భరించేందుకు ముందుకొచ్చారని ఆయన వివరించారు ప్రధాన రహదారి నుంచి హైస్కూల్ భవన ప్రవేశద్వారం వరకు రెండు దారులుగా మొత్తం 1000 అడుగుల కాంక్రీట్‌బెడ్ నిర్మించనున్నట్లు ఆయన వెల్లడించారు రహదారికి రెండువైపులా మొక్కలు నాటుతామన్నారు పనులను బాబూరావు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం చౌదరిలు పర్యవేక్షించారు



పనులకు శంకుస్థాపన చేస్తున్న బాబూరావు

## హైస్కూల్ వేదిక అభివృద్ధి



నిర్మాణంలోని వేదిక

కొత్తవరం(గుడ్లవల్లేరు): శ్రీకానూరి దామోదరయ్య జెడ్పీ హైస్కూల్లో సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు గతంలోని వేదికను అభివృద్ధి చేస్తున్నారు. శుక్రవారం పనులను చేపట్టారు. కానూరి దామోదరయ్య కుటుంబీకులు కేటాయించిన రూ.ఎనిమిది లక్షలతో అభివృద్ధి చేస్తున్నారని కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వల్లభనేని బాబూరావు, కానూరి బాలకృష్ణమోహన్ తెలిపారు.

సాక్షి Sat, 06 August 2016
epaper.sakshi.com/c/12287319

# రూ. 2.50 లక్షలతో పాఠశాలకు రంగులు



తరగతి గదిలో రంగులు వేస్తున్న దృశ్యం

**కొత్తవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మండలంలోని కొత్తవరం శ్రీ కానూరి దామోదరయ్య జడ్పీ ఉన్నత పాఠశాలకు ₹ 2.50 లక్షలతో రంగులు వేస్తున్నారు. 60 ఏళ్ల కిందట ఈ పాఠశాలను దివంగత దామోదరయ్య గ్రామస్థులతో కలసి నిర్మించారు. ప్రస్తుతం భవనం రంగులు వెలిసి కళావిహీనంగా మారింది. దీంతో నిర్మాణ దాత దామోదరయ్య కుటుంబ సభ్యులు సుందరంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. దీనికయ్యే మొత్తం వ్యయం ₹ 2.50 లక్షలను భరించేందుకు ముందుకొచ్చారు. స్థానిక జిల్లా పాలసమితి డైరెక్టర్, ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వల్లభనేని బాబూరావు ఈ బాధ్యతను స్వీకరించారు. దీంతో పక్షం రోజులుగా మరమ్మతులు చేసి తలుపులు, కిటికీలు బాగు చేసి రంగులు వేస్తున్నారు.

# కొత్తవరంలో డిజిటల్ తరగతులు ప్రారంభం



డిజిటల్ తరగతి గదిలో వీక్షిస్తున్న విద్యార్థులు

**కొత్తవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మండలంలోని కొత్తవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులను గురువారం ప్రారంభించారు. ఎంపీపీ కొసరాజు విజయభారతి, జిల్లా పాలసమితిడైరెక్టర్ వల్లభనేని బాబూరావు, సర్పంచి పడమటి సుజాతలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇకపై విద్యార్థులకు దృశ్య మాధ్యమం ద్వారా పాఠాలు బోధించనున్నారు.

# ‘విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి’

**కొత్తవరం(గుడ్లవల్లేరు) :** పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులంతా పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేయాలని, నాణ్యత, పరిశుభ్రతల విషయంలో రాజీ పడవద్దని జడ్పీ ఉపాధ్యక్షురాలు శాయన పుష్పావతి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొత్తవరం జడ్పీ ఉన్నత పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య 480 మంది ఉంటే కేవలం 200 మంది విద్యార్థులే భోజనం చేస్తున్నారని తెలుసుకుని భోజనం చేసి నాణ్యతను పరిశీలించారు. ఉపాధ్యాయులు రోజుకొకరు బాధ్యత తీసుకుని విద్యార్థులు ఎక్కువ మంది తినేలా చూడాలన్నారు. ఇప్పటి నుంచే 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి 10కి 10గ్రేడ్ వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. ఆమె వెంట ఎంఈవో విశ్వమోహన్, సీఆర్పీ రాజేశ్ పాల్గొన్నారు.



విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న జడ్పీ ఉపాధ్యక్షురాలు పుష్పావతి

# పాఠశాల దినోత్సవం



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న జిల్లా పాలసమితి డైరెక్టర్ బాబూరావు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల దినోత్సవం నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకులు కానూరి దామోదరయ్య వర్ధంతిని పురస్కరించుకుని పాఠశాల దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా దామోదరయ్య, శ్రీసరస్వతీదేవి విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యా, సాంస్కృతిక, క్రీడాపోటీల్లో విజేతలైన విద్యార్థులకు రూ. 20 వేల విలువైన బహుమతులను అందజేశారు. గ్రామానికి చెందిన చల్లపల్లి చిరంజీవి ప్రతిభ చూపిన పాఠశాల విద్యార్థులకు రూ. 10 వేల నగదు అందజేసి ప్రతి ఏటా అందిస్తానని ప్రకటించారు. లయన్స్ ప్రముఖులు గుత్తికొండ సుబాస్‌చంద్రబోస్ ప్రతి ఏటా పదవతరగతి విద్యార్థులకు అల్పాహారం కింద రూ. 10 వేలు అందజేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా పాలసమితి డైరెక్టర్ వల్లభనేని బాబూరావు, టీవీ డైరెక్టర్ చల్లపల్లి అమర్ ప్రసాద్, కేఆర్పీ, డాక్టర్ జమ్ముల రామచంద్రరావు, నిమ్మగడ్డ నరసయ్య, సమ్మె నాగయ్య, లక్ష్మణరావు, భూపతి సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

# అజెండా ఏదీ?

## పాఠశాల సముదాయ సమావేశాల తీరిది

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మండలంలోని కౌతవరం, డోకిపర్రు, విన్నకోట ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల సుముదాయాల సమావేశాలు(స్కూల్ కాంప్లెక్స్) నిర్వహించారు. విద్యాసంవత్సరం మరో రెండు నెలల్లో ముగియనున్న తరుణంలో అధికారులు శుక్రవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ఈ సమావేశాలను ప్రారంభించారు. ఆలస్యంగా ఈ సమావేశాలను చేపట్టగా అసలు ఈ సమావేశాలను ఎందుకు నిర్వహిస్తున్నారో తెలియకుండా అజెండా లేకుండా వీటిని చేపట్టడం గమనార్హం. శుక్రవారం సమావేశాలు ప్రారంభమై, ముగిసినా కూడా అజెండాను ఎస్ఎస్ఏ అధికారులు తెలియపర్చక పోవడం గమనార్హం. డోకిపర్రులో తెలుగు, విన్నకోటలో ఆంగ్ల సబ్జెక్టులపై ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు సమావేశాలు జరిపి, నమూనా బోధన చేశారు. అలాగే కౌతవరం చెక్‌పోస్టు ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో గుడ్లవల్లేరు, పెదపారుపూడి, గుడివాడ, గుడివాడగ్రామీణ మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు సముదాయ సమావేశం నిర్వహించారు. ఛైర్మన్లు ఇర్ఫానుల్లా, సీఆర్పీలు నాగరాజు, ప్రవీణ్, అనితా రేచల్‌లు పర్యవేక్షించారు.

### బోధనలో నాణ్యత పెంచేందుకు శిక్షణ తరగతులు దోహదం

**శ్రీనివాసపురం(నందివాడ), న్యూస్‌టుడే:** పాఠ్యబోధనలో నాణ్యత పెంచేందుకు పాఠశాల సముదాయ శిక్షణ తరగతులు దోహదం చేస్తాయని మండల విద్యాశాఖాధికారి మాధవకుమార్ పేర్కొన్నారు. నందివాడ పాఠశాలలో 1, 2 తరగతుల తెలుగు సబ్జెక్టుపై శుక్రవారం నిర్వహించిన శిక్షణ తరగతులను ఎంఈఓ ప్రారంభించారు. అనంతరం ఎమ్మార్పీ రాజశేఖర్, ఉపాధ్యాయులు తెలుగు సబ్జెక్టుపై శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగించారు. రుద్రపాక పాఠశాలలో ఆంగ్లం సబ్జెక్టుపై సముదాయ శిక్షణ తరగతులు కొనసాగాయి. సముదాయ ఛైర్మన్ కనకారావు, తదితరులు పాల్గొన్నారు. శనివారం పుట్టగుంట, వెన్ననపూడి సముదాయ పాఠశాలల్లో లెక్కలు సబ్జెక్టులపై తరగతులు ఉంటాయని ఎంఈఓ తెలిపారు.



నందివాడలో మాట్లాడుతున్న ఎంఈఓ మాధవకుమార్



కౌతవరంలో హాజరైన నాలుగు మండలాల ఉర్దూ ఉపాధ్యాయులు

# నిధులొచ్చిన మూడేళ్లకు సిమెంట్ రోడ్డు నిర్మాణం

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మండలంలోని కౌతవరం ఉన్నత పాఠశాల రహదారిని సిమెంట్‌రోడ్డుగా అభివృద్ధి చేసే పనులకు బుధవారం పూజలు నిర్వహించారు జిల్లా పాలసమితి డైరెక్టర్ వల్లభనేని బాబూరావు ముఖ్య అతిథిగా కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు ఈ రోడ్డు నిర్మాణానికి మూడేళ్ల కిందట ఎంపీ కొనకళ్ల నారాయణరావు ₹ 2 50 లక్షలు కేటాయించారు టెండర్ పొందిన గుత్తేదారుడు పనులు చేసేందుకు ముందుకు రాలేదు ఈ నేపథ్యంలో కొత్త గుత్తేదారుడిని ఎంపిక చేసి పనులు మొదలుపెట్టారు సర్పంచి పడమట సుజాత, తదితరులు పాల్గొన్నారు



పనులు ప్రారంభిస్తున్న జిల్లా పాలసమితి డైరెక్టర్ బాబూరావు

---

## విద్యార్థులకు మంచినీటి వసతి



కౌతవరం(గుడ్లవల్లేరు): విద్యార్థులకు మంచినీటి వసతిని కల్పించేందుకు కౌతవరం వ్యవసాయ పరపతి సహకార సంఘం(పీఏసీఎస్) శ్రీకానూరి దామోదరయ్య జెడ్పీ హైస్కూల్‌లో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. రూ.లక్షలతో నిర్మిస్తున్న ప్లాంట్‌కు అనుసంధానంగా మంచినీటిని తాగేందుకు వీలుగా సరిపడా ఎత్తులో కుళాయిల దిమ్మె నిర్మిస్తున్నారు.

సాక్షి Sat, 13 August 2016
epaper.sakshi.com/c/12512281

# కౌతవరం ఉన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

## సొసైటీ వితరణతో ఏర్పాటు



ఆర్వో ప్లాంట్ ప్రారంభిస్తున్న బాబూరావు, తదితరులు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను శనివారం ప్రారంభించారు. స్థానిక సహకార సొసైటీ నిధులు ₹ 1.75 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ పథకాన్ని జిల్లా పాల సమితి డైరెక్టర్ వల్లభనేని బాబూరావు ప్రారంభించారు. విద్యార్థులకు రక్షిత తాగునీరు అందించేందుకు సొసైటీ వితరణ అందజేయడం అభినందనీయమన్నారు. సొసైటీ అధ్యక్షుడు కానూరి చిట్టిబాబు పూజలు చేసి కొబ్బరికాయ కొట్టారు. కార్యక్రమంలో సొసైటీ ఎండీ నాదెళ్ల సాంబశివరావు, వ్యాపారవేత్త కానూరి బాలు, నీటిసంఘాల అధ్యక్షులు కానూరి సత్యంబాబు, వడ్లమూడి దేశ్‌పతి, డాక్టర్ జమ్ముల రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శం..

## పీఏసీఎస్ సహకారంతో విద్యార్థులకు మంచినీరు




**కౌతవరం(గుడ్లవల్లేరు):** వ్యవసాయ సహకార సంఘం అంటే కేవలం రైతులకే సేవలను అందించేందుకు పరిమితం కాకుండా గ్రామంలో అభివృద్ధి కార్యకలాపాల్లో పాలు పంచుకుంటోంది. దాహార్తితో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు పాఠశాలలో మంచినీటి వసతిని కల్పించటంలో వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) ముందంజలో ఉంది. మండలంలోని కౌతవరం శ్రీకానూరి దామోదరయ్య జెడ్పీ హైస్కూల్లో మంచినీటిని అందించేందుకు ఆర్వో వాటర్ ప్లాంట్‌ను స్థాపిస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్లాంట్‌కు సంబంధించిన పనులు నిర్వహిస్తున్నారు. ప్లాంట్ స్థాపనకు నిధులను స్థానిక పీఏసీఎస్ అందజేస్తోంది.

### ఇప్పటికి రూ.1.50 లక్షలు ఖర్చయ్యాయి



హైస్కూల్ విద్యార్థులకు మంచినీటిని అందించేందుకు వ్యవసాయ సహకార సంఘం ద్వారా నిధులను కేటాయించాం. ఆర్వో వాటర్ ప్లాంట్‌ను హైస్కూల్లో నిర్మిస్తున్నాం. దీనికి ఇప్పటికి రూ.1.50లక్షల నిధులను మా సొసైటీ నుంచే ఖర్చు చేశాం. త్వరలో పనులు పూర్తి చేస్తాం.

– కానూరి రామ్మోహనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు

సాక్షి
Sun, 07 August 2016
epaper.sakshi.com/c/12355645

# విద్యార్థుల్లో సేవా గుణాన్ని పెంపొందించాలి



కౌతవరం(గుడ్లవల్లేరు): సమాజానికి సేవ చేసే గుణాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలని ఓం సాయి సేవా సత్సంగం గురువు కానూరి రాజేంద్రప్రసాద్ అన్నారు. మండల పరిషత్ స్పెషల్ స్కూల్‌కు శనివారం గోడ గడియారాన్ని ఆయన సేవా తత్సంగం తరపున అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయిని పడమటి శారద 36 మంది విద్యార్థులకు బెల్టులు, టైలు తన సొంత ఖర్చులతో పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం.మాధవరావు, డాక్టర్ కె.రామచంద్రరావు పాల్గొన్నారు.

సాక్షి అమరావతి
Sun, 24 July 2016
epaper.sakshi.com/c/11987107

# సీసీ రోడ్డు పనుల ప్రారంభం



కౌతవరం(గుడ్లవల్లేరు): జెడ్పీ హైస్కూల్ రహదారిలో సీసీ రోడ్డు పనులను బుధవారం సర్పంచ్ పడమటి సుజాత ప్రారంభించారు. పనులను పంచాయతీ నిధులు రూ.2.5 లక్షలతో చేపట్టామని ఆమె తెలిపారు. కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వల్లభనేని సుబ్బారావు, పంచాయతీ రాజ్ ఏఈ నాగేశ్వరరావు, కాంట్రాక్టర్ వెంకట్రావు పాల్గొన్నారు.

సాక్షి అమరావతి
Thu, 04 August 2016
epaper.sakshi.com/c/12233